బీఆర్‌ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయండి

నందిగామ: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కొత్తూరులోని పాప్పిరస్ పోర్టులో బీఆర్‌ఎస్ ఆదివారం నిర్వహించనున్న కార్యకర్తల సమావేశాన్ని పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. కొత్తూరు, నందిగామ మండలాలకు సంబంధించిన కార్యకర్తల సమావేశం కొత్తూరులో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లు హాజరు కానున్నట్లు వివరించారు.

హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



స్వామి వారి పల్లకీ సేవలో భక్తులు

షాద్‌నగర్: పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నిర్వహించిన స్వామి వారి పల్లకీ సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆట పాటలు, భజనలతో స్వామి వారిని ఊరేగించారు. ఆలయ అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రచారి, కృష్ణ, ప్రమోద్, సునీల్‌ల ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం పట్టణానికి చెందిన రవీందర్ నాయక్, విజయలక్ష్మీ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. శ్రీశైలంగౌడ్, వసంతరావు, అన్నారం రఘుగౌడ్, రమేశ్, సుప్ప నర్సింలు, రఘునందన్, లక్ష్మణ్, కిషన్, రాఘవేందర్, నారాయణ, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృష్ణచారి, శంకర్‌గౌడ్, యాదగిరి, పద్మ వెంకటేశ్, నాయక్ పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం



విజేతలకు నగదు, ట్రోఫీ అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి, కావలి చంద్రశేఖర్ తదితరులు

పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

షాబాద్: క్రీడల్లో గెలుపోటములు సహజమని పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. షాబాద్ మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామంలో దివంగత మల్లీ జంగయ్య స్మారకార్థం ఆయన కుమారుడు మహేశ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన క్రీడకారులకు శనివారం ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు ఎంతో దోహదపడుతయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కావలి చంద్రశేకర్, అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత మల్లీ వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు ఆంజనేయులుగౌడ్, ఖాజామీయా పటేల్, మహేందర్‌గౌడ్, విజయ్ ఆర్య క్షత్రియ, సంజీవరెడ్డి, సుభాష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్, రఫీక్, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన తప్పనిసరి

- చేవెళ్ల ఏసీపీ కిషన్, తహసీల్దార్ కృష్ణయ్య
- వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ కిషన్, భిక్షపతి

చేవెళ్ల: ప్రతిఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని చేవెళ్ల ఏసీపీ కిషన్, తహసీల్దార్ కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం అగ్నిమాపక కేంద్రం వద్ద వారోత్సవాల వాల్‌పోస్టర్, కరపత్రాలు ఫైర్‌స్టేషన్ అధికారి భిక్షపతితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎలాంటి అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం చేరవేయాలన్నారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ వారోత్సవాల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం అగ్నిమాపక కేంద్రం అధికారి భిక్షపతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి

- మండల విద్యాధికారి వెంకటయ్య
- ఇక నుంచి నిర్వహణ బాధ్యత మహిళా స్వయం సహాయక సంఘాలదే
- కొలువుదీరనున్న అమ్మ ఆదర్శ కమిటీలు
- మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి వెంకటయ్య

మొయినాబాద్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషిచేస్తుందని మండల విద్యాధికారి వెంకటయ్య పేర్కొన్నారు. అందుకు తగ్గట్టు పాఠశాలల పర్యవేక్షణ, మహిళా సంఘాల సభ్యులను భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వం అడుగులు వేసిందని ఆయన పేర్కొన్నారు. శనివారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్‌లకు, ప్రధానోపాధ్యాయులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నుంచి మౌలిక వసతుల కల్పన, పాఠశాలల బలోపేతానికి అవసరమైన పనులను చేపట్టే బాధ్యతలను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో నిర్వహణ బాధ్యతలను ఇక నుంచి మహిళా స్వయం సహయక సంఘాలు చేపట్టనున్నాయని పేర్కొన్నారు. ఇందుకోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపారు. దీంతో పాఠశాలల యాజమాన్య కమిటీల స్థానంలో ఇక నుంచి అమ్మ ఆదర్శ కమిటీలు కొలువుదీరనున్నాయని సూచించారు. జిల్లాలో మొత్తం 508 స్థానిక ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో కమిటీలు ఏర్పాటు చేయనుంది. రూ. 17.88 కోట్లతో అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పాఠశాల పేరుతో గతంలో ఎస్ఎంసీ ఖాతా ఉండేదని ఇప్పుడు అమ్మ ఆదర్శ కమిటీల ఎంపికతో పాఠశాల చైర్ పర్సన్, కన్వీనర్ పేరుతో నూతన ఖాతాను తెరవాలని ఆదేశాలు జారీ అయ్యాయని చెప్పారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, చైర్ పర్సన్లతో కలిసి కొత్త ఖాతా తెరిపించాలని సూచించారు. ఇందులో ఇద్దరికి చెక్ పవర్ ఉంటుందన్నారు. మహిళా సమఖ్య అధ్యక్షురాలు (వీవో) అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్‌గా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. 1నుంచి 10 తరగతులు చదివే విద్యార్థుల తల్లుల్లో ప్రతి తరగతికి ముగ్గురు చొప్పున కమిటీలకు సభ్యులుగా ఎన్నుకుంటారన్నారు. వీరు మహిళా స్వయం సహాయక సభ్యులై ఉండాలన్నారు. ఈ ముగ్గురిలో ఒకరు ఎస్సీ, ఎస్టీ ఉండాలన్నారు. అంతేకాకుండా గ్రామంలో ఒకే వీవో ఉండి పాఠశాలలు ఎక్కువగా ఉన్న చోట ఆ వీవో అన్ని పాఠశాలలకు చైర్మన్‌గా ఉంటారన్నారు. ఎక్కువ సంఖ్యలో వీవోలు ఉంటే రోటేషన్ పద్ధతిలో ఆ పాఠశాలలకు చైర్మన్‌గా ఉంటారని తెలిపారు.

కమిటీల విధులు..

ఈ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు విద్యా, పాఠశాలల నిర్వహణలో పాలుపంచుకుంటాయన్నారు. పాఠశాలల పర్యవేక్షణ, బలోపేతం చేయడం, తాగునీటి సౌకర్యాలు, బడుల మరమ్మత్తులు, మరుగుదొడ్ల నిర్మాణం, పాతవి పునరుద్ధరణ, తరగతి గదుల విద్యుదీకరణ, పారిశుద్ధ్యనిర్వహణ, సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు, విద్యార్థుల యూనిఫామ్ తదితర పనులను చేపట్టవలసి ఉంటుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల నిర్వహణను పర్యవేక్షిస్తారన్నారు. ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరు పర్యవేక్షణతో పాటు విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చూడాలని తెలిపారు. పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో రూ. 25వేల వరకు అయ్యే పనులకు టెండర్లు లేకుండా చేయవచ్చన్నారు. అంతకు మించితే టెక్నికల్ కమిటీలు, జిల్లా సమైక్య ద్వారా పాలన అధికారులకు నివేదించొచ్చన్నారు. ఏఈ, డీఈ పనుల రికార్డులను ఎంబీలో నమోదు చేస్తారని తెలిపారు. రూ. లక్ష దాటితే కలెక్టర్‌ల పర్యవేక్షణలో చెల్లించాలని సూచించారు. పనులు పూర్తయ్యాయని ప్రధానోపాధ్యాయుడు ధ్రువీకరించిన తరువాతే బిల్లుల చెల్లింపులు జరుగుతాయన్నారు. పనులకు ఉపాధి, ప్రత్యేక అభివృద్ధి నిధులు పాఠశాలల్లో చేపట్టే పనుల కోసం ఇతర ప్రభుత్వ సంస్థలు ఇచ్చే వాటిని ఖర్చు చేయాలని నిర్ణయించిందన్నారు. నిర్వహణ పర్యవేక్షణ కోసం పనుల విలువలో 3 శాతం నిధులను సర్వీస్ చార్జీల కింద కమిటీలకు జిల్లా పాలన అధికారులు చెల్లిస్తారన్నారు. జిల్లాలోని 12 మండలాల పరిధిలో 508 ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలల్లో గుర్తించిన పనుల వ్యయంపై ఏర్పాటు చేసిన టెక్నికల్ కమిటీలు బడ్జెట్ నిధుల అంచనాలను రూపొందిస్తాయని సూచించారు. ఆయా మండలాలు పాఠశాల్లో చేపట్టే పనులు, నిధులు, కేటాయింపులు, పర్యవేక్షించే శాఖలు, అంశాలపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. గుర్తించిన పాఠశాలల్లో అత్యవసర పనులను జూన్ 10 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో పకడ్బందీగా కమిటీల ఏర్పాటు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రేణుక, నర్సింహ్మారావు, మల్లయ్య, శ్రీనివాసులుగౌడ్, నర్సింహులు, రాములు, రజియాసుల్తానా, రఘునాథ్, అంబీర్‌దాస్, అబ్దుల్ హమీద్, వెంకటయ్య, గోపాల్, మల్లేష్, అన్నపూర్ణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మహిళా సహాయక సంఘాల వీవోలు తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే.. కరెంటు కట్!

కొందుర్గు: చినుకు పడితే గ్రామాల్లో కరెంట్ కట్ చేస్తున్నారని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాత్రి కొద్దిపాటి వర్షానికే రాత్రి మొత్తం కరెంటు సరఫరా నిలిపివేశారని, దీంతో పలు గ్రామాలు అంధకారంలో ఉండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల బెడదకు రాత్రంతా నిద్రలేక జాగరణ చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

మహేశ్వరం: మామిడిపల్లి రంగనాయకుల కాలనీలోని శ్రీశ్రీశ్రీ సిద్ధి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహాగణపతి, శివలింగ, నందీశ్వర, పార్వతీదేవి, మహావిష్ణు, సూర్య భగవానుడు, శిఖర కలశం, ధ్వజ స్తంభం నూతన విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా తొలిరోజు వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ గంగపూజ, ఆలయ ప్రవేశం, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం, సప్తమాతృక సహిత లక్ష్మి కలశస్థాపనం, మహా మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులకు ఇబ్బంది కలగకుండా కార్యక్రమ నిర్వాహకులు, కార్పొరేటర్ యాతం పవన్‌కుమార్ యాదవ్ తగిన చర్యలు తీసుకున్నారు. ఈ ప్రతిష్ఠాపనోత్సవాలతో రంగ నాయకుల కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రాజేశ్, శ్రీరాములు, భాస్కర్, రామకృష్ణ, రవి పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ పునఃప్రతిష్ఠ

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, భాగ్యనగర్ బ్యాంక్ చైర్మన్ నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, ఇంద్రసేనా, కో-ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యెల్మెల మమత సుదర్శన్ రెడ్డి, కోటగిరి జంగయ్య, కుమార్‌గౌడ్, సుభాన్‌యాదవ్, అశోక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే విజయం



మొయినాబాద్ రూరల్: మాట్లాడుతున్న మాజీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాఘవరెడ్డి

షాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే విజయమని, చేవెళ్ల గడ్డపై బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తామని జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చేవెళ్లలో నిర్వహించిన మాజీ సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు షాబాద్ నుంచి బస్సుల్లో ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 120 రోజుల్లోనే తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. రాష్ట్రంలో పంటలు ఎండుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, కో-ఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కుమ్మరి దర్శన్, దయాకర్‌చారి, దర్శన్, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ రూరల్‌లో..

మొయినాబాద్ రూరల్: చేవెళ్ల గడ్డపై బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని జిల్లా సర్పంచుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాఘవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి వేలాది మంది తరలివెళ్లారు. బాకారంలో జిల్లా సర్పంచ్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాఘవరెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేద్దామని సూచించారు. ఈ సమావేశానికి తరలివెళ్లిన వారిలో రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం మాజీ అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, అమ్డాపూర్‌లో మన్నె ప్రభాకర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, సైపాల్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, కొళ్ల సిద్దయ్య తదితరులు కార్యకర్తలను భారీగా తరలించారు.



షాబాద్: సభకు తరలుతున్న జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డితో, నాయకులు, కార్యకర్తలు

శివకుమార్ మృతి పార్టీకి తీరని లోటు



ఆర్థిక సహాయం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

షాబాద్: మాజీ వైస్ ఎంపీపీ మంగలి శివకుమార్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్, పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ వైస్ ఎంపీపీ మంగలి శివకుమార్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వారు శనివారం మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట పీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, షాబాద్ మాజీ సర్పంచ్ సుబ్రమణ్యేశ్వరి రవీందర్, సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్, చెన్నయ్య, తదితరులు ఉన్నారు.



షాబాద్: నివాళులర్పిస్తున్న చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, భీంభరత్

ఆర్థిక సాయం..

మొయినాబాద్ రూరల్: కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటుందని పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మండల అధ్యక్షుడు మాణయ్య పేర్కొన్నారు. అజీజ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త డప్పు రాజు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వారు శనివారం భార్య భాగ్యకు రూ.50వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డప్పు రాజు లేని లోటు పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీశ్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ రాంరెడ్డి, కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కేబుల్ రాజు, పార్టీ ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకటేశ్, నరేందర్‌గౌడ్, రాంచందర్, నాగరాజు, బుచ్చాలు, బిక్షపతిముదిరాజ్, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి

షాద్‌నగర్: ముదిరాజ్‌ల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ముదిరాజ్ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముదిరాజ్‌ల సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బీసీ కార్పొరేషన్ ఏర్పాటులో భాగంగా ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రిజర్వేషన్ల విషయంలో ముదిరాజ్‌లను బీసీ-ఏ క్యాటగిరిలోకి చేర్చేందుకు త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. షాద్‌నగర్‌లో పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయం అందజేస్తానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కొంకళ్ల చెన్నయ్య, అంచ రాములు, కావలి శ్రీశైలం, తుమ్మల గోపాల్, అందెమోహన్, మంగ మధు, శ్రీధర్‌వర్మ, బుడ్డ నర్సింహ్మ, పెంటయ్య, అనసూయమ్మ, మహేశ్, రమేశ్, మంగ అశోక్, గిరి, సతీశ్, పూజారి మల్లేశ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్